# ప్రమాదంలో మృతి చెందిన వారా నానికి ఘన నివాళి

పోలవరం ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి

**పోలవరం మీ వార్త ఆగస్టు 23** పోలవరం పంచాయతీలో వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్న వారా నాని ఇటీవల ఏలూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, సహచరులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఆదివారం నిర్వహించిన వారా నాని పెద్దకార్యం కార్యక్రమానికి ఏలూరు జిల్లా ఎంపీపీ చాంబర్ అధ్యక్షులు, పోలవరం ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి హాజరై నాని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సుంకర వెంకట రెడ్డి మాట్లాడుతూ నాని అకాల మరణం ఎంతో బాధాకరమని, కుటుంబానికి తీరని లోటు ఏర్పడిందని అన్నారు. పంచాయతీ వర్కర్‌గా నాని అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. నాని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.



నాని మృతికి సంతాపం తెలిపేందుకు పెద్దకార్యం కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది, బంధువులు, స్నేహితులు, గ్రామస్థులు హాజరై ఆయనకు నివాళులర్పించారు. నాని ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వారు ప్రార్థించారు.

# చిన్ననాటి మిత్రులు"క్లాస్మేట్స్ నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగడం గర్వకారణం.

జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి.

**అనంతగిరి,ఆగస్టు 23 ( మీ వార్త )** అనంతగిరి మండలం కొత్తవలస ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో కలిసి చదువుకున్న తన చిన్ననాటి మిత్రులు,క్లాస్మేట్స్ నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేస్తుండటం తనకు ఎంతో ఆనందంగా,గర్వంగా ఉందని జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి అన్నారు.ఈ సందర్భంగా చిట్టం మురళి మాట్లాడుతూ..కొత్తవలస ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో కలిసి చదువుకున్న రోజులు తన జీవితంలో ఎన్నటికీ మరచిపోలేని మధుర జ్ఞాపకాలుగా నిలిచిపోయాయని తెలిపారు.ఒకే తరగతి గదిలో కలిసి కూర్చుని చదువుకోవడం,కలిసి నవ్వుకోవడం,సరదాగా గడిపిన ఆ రోజులు ఇప్పటికీ తన కళ్లముందు మెదులుతున్నాయని అన్నారు.తమకు విద్యాబుద్ధులు నేర్పిన సూర్యరావు, సొమర,మత్స్యలింగం,కోటేశ్వరరావు,ఇలా తదితర గురువులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా స్మరించుకున్నారు.తమ జీవితాలకు దిశానిర్దేశం చేసిన ఉపాధ్యాయుల సేవలను ఎప్పటికీ మరచిపోలేమని,వారు నేర్పిన క్రమశిక్షణ,విద్యా విలువలు తమ జీవితాల్లో ఎంతో ప్రభావం చూపాయని తెలిపారు.తనతో కలిసి చదువుకున్న అనేకమంది మిత్రులు నేడు ఉపాధ్యాయులు,గంగరాజు డి.ఎడ్,బీఎస్సీ బీఎడ్ విద్యార్హతలతో లెక్చరర్‌గా,హరీష్ పీహెచ్‌డీ పూర్తి చేసి ప్రొఫెసర్‌గా,గణేష్ ఫార్మసిస్ట్‌గా,సుధాకర్ ఆంధ్రజ్యోతి



పాత్రికేయుడిగా,పాస్టర్లుగా,వి.రాజు ఎం.ఏ.పొలిటిక్స్ విద్యతో మిషనరీ సేవల్లో,న్యాయవాదిగా ప్రేమ్ కుమార్,తదితరులు వివిధ రంగాల్లో స్థిరపడి సమాజానికి సేవ చేస్తుండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తన చిన్ననాటి మిత్రుడు,క్లాస్మేట్ ఎల్.బి.ప్రేమ్ కుమార్ న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా ముందుకు సాగుతుండటం తనకు ప్రత్యేకంగా గర్వకారణమని చిట్టం మురళి పేర్కొన్నారు.చిన్నతనంలో ఒకే తరగతి గదిలో కలిసి చదువుకున్న మిత్రులు నేడు తమ తమ రంగాల్లో మంచి స్థాయికి ఎదగడం చూస్తుంటే, తాము చదువుకున్న పాఠశాలపై మరింత గర్వంగా ఉందన్నారు.కొత్తవలస ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల మాకు కేవలం చదువు చెప్పిన పాఠశాల మాత్రమే కాదు..మా జీవితానికి పునాది వేసిన విద్యాలయం.అక్కడ మాకు విద్యాబుద్ధులు నేర్పిన మా గురువులందరికీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం.వారితో పాటు ఒకే తరగతి గదిలో కలిసి చదువుకున్న నా క్లాస్మేట్స్ నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉండటం నాకు ఎంతో ఆనందంగా,గర్వంగా ఉంది.మా మిత్రులందరూ మరింత ఉన్నతంగా ఎదిగి,సమాజానికి మంచి సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను"అని చిట్టం మురళి అన్నారు.చిన్ననాటి స్నేహాలు ఎప్పటికీ చెరిగిపోవని,కలిసి చదువుకున్న మధుర జ్ఞాపకాలు జీవితాంతం మనతోనే ఉంటాయని అన్నారు.మనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల జ్ఞాపకాలు,మనతో కలిసి చదువుకున్న స్నేహితుల అనుబంధం ఎప్పటికీ మన హృదయాల్లో నిలిచిపోతాయని చిట్టం మురళి పేర్కొన్నారు.

# జిల్లా గౌరీ గవరసేవాసంఘం నూతన అధ్యక్షుడిగా తనకాల వెంకటరమణ ప్రమాణ స్వీకారం


**కోరుకొండ ఆగస్టు 23 (మీ వార్త ప్రతినిధి)** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరీ గవర సేవా సంఘం నూతన అధ్యక్షుడిగా తనకాల వెంకటరమణ, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం నిర్వహించారు.తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలంశ్రీరంగపట్నం గ్రామంలో గౌరీ గౌర సేవా సంఘం ప్రమాణ స్వీకారోత్సవం అధ్యక్షుడు తనకాల వెంకటరమణ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగానిర్వహించారు.ఈకార్యక్రమానికి అనకాపల్లి మాజీ పార్లమెంట్ సభ్యురాలు బీశెట్టి సత్యవతి దంపతులు పాల్గొని నూతనంగా ఎంపికైనతనకాలవెంకటరమణ దంపతులకు పూలమాలలు వేసి దుస్సాల్వాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పెద్దలు వేసిన బాటలో నడుస్తూ గౌరీ సేవా సంఘాలను బలోపేతం చేస్తున్న గౌరీ పుత్రులందరికీఅభినందనలు తెలియజేశారు. ఇదేవిధంగా రాష్ట్రంలో గౌరీ పుత్రులు చేసే ఏకార్యక్రమాలకైనా రాష్ట్ర నలుమూలల నుండి హాజరై అందరూతమసహాయ సహకారాలు అందించి సంఘాల బలోపేతానికి, గౌరీ పుత్రుల అభ్యున్నతికి తోడ్పడాలని సూచించారు. అలాగే జిల్లా గౌరీ గవర సేవా సంఘం అధ్యక్షులుగా ఎంపికైన తనకాల వెంకటరమణ దంపతులకు పలు జిల్లాల నుండి విచ్చేసిన గౌరీ గవర సంఘం ప్రతినిధులు, సభ్యులు, మహిళలు, యువత, గ్రామ పెద్దలు, సేవాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలదండలు వేసి సాల్వాలతో ఘనంగా సత్కరించి,నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.తొలుతగా సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి గౌరీ గవర దేవతలకు ప్రత్యేక పూజలు



నిర్వహించారు. అనంతరం నూతనంగా ఎంపికైన జిల్లాఅధ్యక్షులు తనకాల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి ఆడారి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు వేగి అప్పలనాయుడు, కొడేల వెంకట గణపతి( దుబాయ్ గణపతి ) గౌరవ అధ్యక్షులు కాళ్ల సత్యనారాయణ, కోశాధికారి ఎల్లపు వరహా జగన్మోహన్ రావు (బుజ్జి)కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. సంఘం ఆశయాలు, లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ సభ్యుల సంక్షేమంతో పాటు సమాజసేవలోముందుండాలని నూతన కార్యవర్గ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.. గౌరీ గవర సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. సంఘం కేవలం ఒక సామాజిక సంస్థగా కాకుండా ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలిచే సేవా వేదికగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోఏ ఎమ్ సి చైర్మన్ తనకాలవెంకటరమణమ్మ నాగేశ్వరరావు, మద్దాల రమణ పెద్దమ్మాజీ, కొడేల వెంకట గణపతి (దుబాయి గణపతి) తనకాల శ్రీనివాస్, రాపేటి.సత్యానందం,సూరిశెట్టి భాస్కర్, కోయిడాల నానాజీ, సూరిశెట్టి మహేష్, మద్దాల కృష్ణ, మద్దాల దుర్గాప్రసాద్, ఎల్లపు రాజు, సూరిశెట్టి పాండురంగ, తనకాల ప్రసాద్, పెంటకోట సూర్యనారాయణ (దత్తుడు)గౌరీ పుత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతనగూడెంలో తైలం చంద్రశేఖర్ కుమార్తె శ్రావణి లక్ష్మి పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరైన

మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు
ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి



**పోలవరం మీ వార్త ఆగస్టు23** పోలవరం మండలం నూతనగూడెం గ్రామంలో కీ.శే. తైలం రాంబాబు కుమారుడు తైలం చంద్రశేఖర్ పెద్ద కుమార్తె శ్రావణి లక్ష్మి పుష్పాలంకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
వధువును ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.
కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఎంపీపీ ఛాంబర్ అధ్యక్షులు, పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి మండల అధ్యక్షులు,బుగ్గ. మురళి కృష్ణ, కొరసిక. శ్రీనివాసు. పొడుం. శ్యామ్ కుమార్ గణేష్ పాల్గొన్నారు.
వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.
అతిథులకు కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు.
గ్రామ ప్రజలు కూడా కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు.
శ్రావణి లక్ష్మి భవిష్యత్తు సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.
కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు శుభాభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో విజయవంతంగా జరిగింది.

## గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి నిర్మాణం మంత్రి పొన్నంతోనే సాధ్యం ...

గీకురు రవీందర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు, డిసిసి ఉపాధ్యక్షులు....



**చిగురుమామిడి ఆగస్టు 23 (మీ వార్త విలేకరి):** హుస్నాబాద్ ప్రాంత ప్రజల చిర కాల కోరిక, ఆశా, శ్వాస అయిన గౌరవెల్లి రిజర్వాయర్ ప్రాజెక్ట్ పనులు మంత్రి పొన్నం ప్రభాకర్ హాయంలోనే పూర్తవుతాయని మాజీ జెడ్పిటిసి సభ్యులు, డిసిసి ఉపాధ్యక్షులు ధీమా వ్యక్తం చేశారు. చిగురుమామిడి మండల కేంద్రంలో పత్రికా సమావేశంలో గీకురు రవీందర్ మాట్లాడుతూ 2007 మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయములో శిలాఫలకం వేసిన ప్రాజెక్టు 2027 పూర్తయి హుస్నాబాద్ ప్రాంత ప్రజల ఆశలు నెరవేరుతాయన్నారు. ఈ ప్రాజెక్ట్ వల్ల హుస్నాబాద్ పరిసర 7 మండలాలలో సుమారు 1.06 లక్షల ఎకరాలకు నీరు అందుతుందని, ఈ ప్రాంత ప్రజలకు సాగు నీటి, త్రాగు నీటి శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (టీ+u) క్లియరెన్స్ లభించిందని, ప్రాజెక్టుకు సంబంధించిన అడ్డంకులు తొలిగి పోయాయన్నారు. కాలువల నిర్మాణ భూసేకరణ కోసం నిర్వాసితుల పరిహారం అందించేందుకు ప్రభుత్వం సుమారు రూ. 259 కోట్లు విడుదల చేసిందన్నారు. అందులో కరీంనగర్ జిల్లాకు రూ. 70 కోట్లు కేటాయించగా ఇప్పటికే రైతుల ఖాతాల్లో పరిహార డబ్బులు జమవుతున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికే 80 శాతం భూసేకరణ జరిగిందని, మిగిలిన భూసేకరణను వేగవంతం చేసి, త్వరలోనే పూర్తి స్థాయిలో కాలువల పనులకు టెండర్లు పిలవనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడం హర్షనీయమన్నారు. అంతేగాక ఇటీవల ఒక సమావేశములో మంత్రివర్యులు మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయందే ఓట్లు అడగబోమని చెప్పడం ప్రాజెక్ట్ నిర్మాణంపై ఆయనకున్న బాధ్యత, చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

## ఎల శేఖర్ బాబుకు 'యూత్ ఎక్సలెన్స్ అవార్డు--2026'

కళాభారతిలో ఘనంగా ప్రదానం...




**చిగురుమామిడి ఆగస్టు 23 (మీ వార్త విలేకరి):** బెజ్జంకి మండలం బేగంపేట గ్రామానికి చెందిన ఎల శేఖర్ బాబుకు 'యూత్ ఎక్సలెన్స్ అవార్డు--2026' లభించింది. ఫ్రెండ్స్ కల్చరల్ అకాడమీ, చిరంజీవి హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. కళాభారతిలో జరిగిన కార్యక్రమంలో గౌరవ డీఎస్పీ ప్రతాప్, జబర్దస్త్ నటుడు జీవన్, మిలీనియం శ్రీనివాస్, సొల్లు అజయ్ వర్మ చేతుల మీదుగా ఎల శేఖర్ బాబు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా శేఖర్ బాబును పలువురు అభినందించారు...

## తాడేపల్లిగూడెంలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు



**తాడేపల్లిగూడెం ఆగస్టు 23 (మీ వార్త ప్రతినిధి)** పద్మ విభూషణ్,మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు పురస్కరించుకొని మెగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెంలో చిరంజీవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ దేవత బలుసులమ్మ దేవాలయంలో చిరంజీవి పేరున ప్రత్యేక పూజలు నిర్వహించి మిఠాయిలు పంచారు. అనంతరం మెగాస్టార్ చిరంజీవి నటించిన లికాకాలిసినిమా టీజర్ ను రంగ మహల్ థియేటర్ నందు తిలకించారు.అనంతరం పడాల వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం పట్టణం ప్రధాన వంతెనకు ఇరువైపులా బిక్షాటన చేసే వారికి దుప్పట్ల పంపిణీ చేయడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,చిరంజీవి ఫాన్స్, మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ మాట్లాడుతూ సినీ పరిశ్రమలో ఎవరి అండ లేకుండా చిత్ర పరిశ్రమను శాసించే స్థాయికి ఎదగడం కేవలం ఒక మెగాస్టార్ చిరంజీవికి మాత్రమే చెల్లిందన్నారు.కష్టపడి పైకి వచ్చిన మెగాస్టార్ చిరంజీవి ఆయురారోగ్యాలతో కలకాలం నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.దాట్ల జగన్నాథరాజు, రౌతు సతీష్,రౌతు సోమరాజు, కాళ్ల గోపికృష్ణ పలువురు పాల్గొన్నారు.

## బాధితుడికి రూ.లక్ష యాభై మూడు వేలు సీఎంఆర్ఎఫ్ ఎల్.ఓ.సి. అందజేసిన ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, ఆగస్టు 22, (మీ వార్త ప్రతినిధి)** పెంటపాడు మండలం బోడపాడు గ్రామానికి చెందిన వాకలపూడి వెంకన్న బాబు అనే వ్యక్తికి శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అవసరమైంది. దీంతో ఆ గ్రామానికి చెందిన జనసేన నాయకులు మట్టా సత్యనారాయణ ఈ విషయాన్ని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లారు.దీంతో ఎమ్మెల్యే తక్షణమే స్పందించారు.వాకలపూడి వెంకన్నబాబు అవసరతను గ్రహించిన ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ కార్యాలయం సిబ్బందితో మాట్లాడి శస్త్ర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.1,53,000 లు మొత్తానికి ఎలోసీ తీసుకువచ్చారు.ఈ ఎలోసీ లెటర్ ను శనివారం తాడేపల్లిగూడెం శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న బాబు కుటుంబీకులు,బోడపాడు గ్రామస్తులు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, జనసేన నాయకులు మట్టా సత్యనారాయణ పాల్గొన్నారు.

## సత్తినీడి వారి నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా.

అమలాపురం, మీ వార్త ప్రతినిధి, ఆగస్టు, 23



ఆలమూరు:తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం ఆరికరేవులలో ఆదివారం జరిగిన సత్తినీడి అప్పన్న సంధ్య దంపతుల కుమారుడు భాస్కర రమేష్, తేజ ల నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే నూతన వధువరులను ఆశీర్వదించి, దీవించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి కృష్ణ, దొండపాటి సుబ్బరాజు, సత్తినీడి వెంకటేశు లు,దేవన దుర్గ ప్రసాద్,పంపన అంజిబాబు, వడ్లమూరి రాజు, మల్యాల బాబి, పాలూరి బుల్లబ్బాయి,ఎలుగుబంట్ల బూరయ్య,కోనసీమ శివ,డిపిరావు,ఎరుకొండ గణేష్,లంకే వెంకటరెడ్డి,నార్గని సెంథిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంతో చర్చలు సఫలం

-మొదటిపేజీ తరువాయి

తలపెట్టదలచిన సమ్మెను విరమిస్తున్నట్లు ఆటో కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు ప్రకటించారు. ఈ మేరకు ఆటో కార్మికుల సంఘాల డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆర్టీసీ ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేయనుందన్న వార్తల్లో ఏమాత్రం వాస్తవం లేదని అవి కేవలం తప్పుడు ప్రచారమని ఆయన స్పష్టం చేశారు. కార్మిక, రవాణా, ఆటో కార్మికుల

## చిరంజీవి జీవితం నేటి యువతకు ఆదర్శం : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం ఆగస్టు 22 (మీ వార్త ప్రతినిధి)** ఎటువంటి సినీ నేపథ్యం లేకుండా మొగల్తూరు అనే చిన్న గ్రామం నుంచి వచ్చి తన కష్టం పట్టుదల క్రమశిక్షణతో మెగాస్టార్ స్థాయికి ఎదిగి నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకంగా పద్మ విభూషణ్,మెగాస్టార్ చిరంజీవి నిలిచారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు సినీ చరిత్రలో చిరంజీవి అనే పేరు ఒక శిఖరం అన్నారు. కేవలం నటుడిగా మాత్రమే కాకుండా,గొప్ప మనిషిగా, సమాజ సేవకుడిగా ఆయన వ్యక్తిత్వం ఎంతో ఉన్నతమైందన్నారు.1998లో స్థాపించిన చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా లక్షలాది మందికి రక్తం, వేల మందికి చూపును ప్రసాదించిన మహోన్నత వ్యక్తి చిరంజీవి అన్నారు. కరోనా సమయంలో సినీ కార్మికులను ఆదుకునేందుకు సీసీటీ నీ ఏర్పాటు చేసి వారికి అండగా నిలిచారని తెలిపారు.చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తాడేపల్లిగూడెం ఆటో యూనియన్ సభ్యులకు వస్త్రాలను పంపిణీ చేసి తన సామాజిక బాధ్యతను చాటిచెప్పారు.అనంతరం మెగా యూత్ ఫోర్స్ నూతన కార్యవర్గ సభ్యులను మరియు అఖిల భారత చిరంజీవి సభ్యులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బొలిశెట్టి రాజేష్,తోట రాజా,వర్తనపల్లి కాశీ,పాలూరి వెంకటేశ్వరరావు, నీలపాల దినేష్ కుమార్ యాదవ్,జనసేన పార్టీ నాయకులు,వీర మహిళలు, జనసైనికులు,మెగా అభిమానులు,తాడేపల్లిగూడెం ఆటో యూనియన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవం

పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**కృత్తివెన్ను ఆగస్టు 23(మీ వార్త ప్రతినిధి)** కృత్తివెన్ను మండలం నిడమర్రు గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ .ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## వారది ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో

ఉచిత వైద్యశిబిరం విజయవంతం

జంగారెడ్డిగూడెం జాబిల్లి హాస్పిటల్ వారిచే నిర్వహణ



**కుక్కునూరు ఆగస్టు 23 (మి వార్తా ప్రతినిధి)** జంగారెడ్డిగూడెం జాబిల్లి హాస్పిటల్ నేతృత్వంలో ఆదివారం కుక్కునూరు మండల కేంద్రంలోని శ్లోక స్కూల్ ఆవరణలో కుక్కునూరు వారధి ప్రెస్ క్లబ్ అధ్యర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైనది. పలు గ్రామాల నుంచి వివిధ అనారోగ్య సమస్యలలో బాధపడుతున్న సుమారు 200 పైగా రోగులు శిబిరానికి తరలివచ్చారు.వైద్యులు అనిల్ కుమార్ నేతృత్వంలో పలు విభాగాల వైద్యులు రోగులను పరీక్షించారు.అవసరమైన రోగులకు రక్తపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కాగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. అనంతరం స్థానిక గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా స్థానిక తహసీల్దార్ పి.చలపతి రావు, టీడీపీ మండలం అధ్యక్షులు ములిశెట్టి నాగు, మాజీ సర్పంచ్ పిచ్చుక రాజు, బిజెపి అధ్యక్షులు కె వి ఎన్ దొర, బిజెపి నాయకులు నాయకులు లక్షమనచార్యులు పాల్గొని ఈ కార్యక్రమం ప్రారంభించించారు.హాస్పిటల్ మేనేజర్ రవి, పీఆర్ఓ ఏడుకొండలు, వారధి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, లక్ష్మణ స్వామి, నిమ్మల. ప్రసాద్,మంత్రి.గోపాల కృష్ణ,చాంద్ పాషా, బాల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## రాయబారులుగా నిలవాలి

-మొదటిపేజీ తరువాయి

ధన్యవాదాలు అని సీఎం తన ట్వీట్?లో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తీవ్రంగా ఖండించిందన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ వ్యవహారంపై స్పందిస్తూ, ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం ప్రవర్తిస్తోందని, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను ఇలా అడ్డుకోవడం దారుణమంటూ తనకు మద్దతుగా నిలిచారన్నారు. తనకు కొండంత అండగా నిలిచిన పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

హైదరాబాద్ వచ్చాక అన్ని విషయాలపై మాట్లాడతా : అంతేకాకుండా, ఈ విషయంలో జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తనకు, తెలంగాణ ప్రభుత్వానికి అండగా నిలిచిన వివిధ రాజకీయ పార్టీల నేతలకు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. బోస్టన్ పర్యటన రద్దు కావడంతో కొన్ని గంటల్లోనే లండన్ నుంచి బయలుదేరి హైదరాబాద్ చేరుకోనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. భాగ్యనగరానికి చేరుకున్న వెంటనే విదేశాంగ శాఖ నిర్ణయం, దానికి వెనుక ఉన్న రాజకీయం, పర్యటన వివరాలకు సంబంధించిన అన్ని

## పుత్రదా ఏకాదశి సందర్భంగా సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో విశేష పూజలు



**మచిలీపట్నం, ఆగస్టు 23:(మీ వార్త ప్రతినిధి)** పుత్రదా ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం 8.30 గంటలకు మచిలీపట్నంలోని సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మరియు విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యాలయ ప్రముఖ్ శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం గారు, ఆలయ పూజారి శ్రీ శేషు గారు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. పుత్రదా ఏకాదశి విశిష్టతను పురస్కరించుకుని భక్తులు స్వామివారిని దర్శించుకుని, కుటుంబ శ్రేయస్సు, సంతాన సౌభాగ్యం, ఆరోగ్యం, ఐశ్వర్యం కోసం ప్రార్థనలు చేశారు.పూజా కార్యక్రమంలో ఆలయ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తుల నామస్మరణలు, ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.పుత్రదా ఏకాదశి రోజున శ్రీమహావిష్ణువును భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ద్వారా కుటుంబంలో సుఖశాంతులు, సంతాన సౌభాగ్యం కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ సందర్భంగా నిర్వహించిన విశేష పూజలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించాయి.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ఆలయ ధర్మకర్తలు, పూజారి మరియు భక్తులు సమన్వయంతో పాల్గొన్నారు.

## టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా నివాళులు



**మచిలీపట్నం, ఆగస్టు 23:(మీ వార్త ప్రతినిధి)** శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా 23-08-2026 మధ్యాహ్నం 12 గంటలకు త్రిపుర ఫౌండేషన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వ హిందూ పరిషత్ కృష్ణాజిల్లా కార్యాలయ ప్రముఖ్ శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం హాజరై ప్రకాశం పంతులు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు భారత స్వాతంత్ర్యోద్యమంలో ధైర్యం, దేశభక్తి, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన మహనీయుడని పేర్కొన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ప్రజా జీవితంలో నిస్వార్థ సేవ, ధైర్యం, న్యాయం పట్ల నిబద్ధత వంటి విలువలను ప్రకాశం పంతులు ఆచరణలో చూపించారని, యువత ఆయన జీవిత చరిత్రను అధ్యయనం చేసి దేశసేవ, సమాజసేవ పట్ల స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు.దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహనీయులను స్మరించుకోవడం ద్వారా దేశభక్తి భావనను మరింత బలోపేతం చేయవచ్చని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రకాశం పంతులు సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు.

## మంగినపూడి బీచ్‌లో 63 అడుగుల గణేష్ విగ్రహం కోసం పవిత్ర మట్టి సేకరణ



**మచిలీపట్నం ఆగస్టు 23(మీ వార్త ప్రతినిధి)** ఆదివారం సాయంత్రం 5 గంటలకు ముడుస్తంభాల సెంటర్ నుండి 63 అడుగుల గణేష్ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం మట్టిని సేకరించి మంగినపూడి బీచ్‌కు తీసుకువెళ్లే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా తరఫున జిల్లా కార్యాలయ ప్రముఖ్ శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ మట్టి సేకరణ కార్యక్రమం గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తుల్లో ఆధ్యాత్మిక భావనతో పాటు సామాజిక ఐక్యతను పెంపొందించే కార్యక్రమంగా నిలిచింది.

